క్లుప్తంగా

మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి

భువనగిరి : మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని రిటైర్డ్ సీడబ్ల్యూఓ జ్యోతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్ భవనంలో సార్ప్ స్వచ్ఛంద సంస్థ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణులు పోషకాహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల, సంస్థ వ్యవస్థాపకులు సుదర్శన్, ప్రసాద్, సురపంగ శివలింగం, రాంచంద్రయ్య, రవివర్ధన్, యాదగిరి, ప్రకాష్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మల్కాజ్‌గిరి జిల్లా గాజులరామారంలో ఈ నెల 20 నుంచి నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోద శ్రీరాములు, జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, శ్రీనివాస్, బండి జంగమ్మ, కొల్లూరి రాజయ్య, కళ్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, బచ్చనగొని గాలయ్య, చేక్క వెంకటేష్, బోడ సుదర్శన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఈ నెల 20న మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ రాష్ట్ర మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు పాల్గొన్నారు.

టై, బెల్టులు అందజేత

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాలలో వలంటీర్ నియామకానికి మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి రూ.50వేల విరాళాన్ని శుక్రవారం అందజేశా రు. ఇడెం స్వరూపా స్మారక్ ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్ విద్యార్థులకు టై, బెల్టులు, శ్రీ లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూటి మురళీధర్ పెన్నుల బాక్స్‌లను అందజేశారు. కర్రె ఆనంద్ పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకు శ్రీరామ కళాశాలల చైర్మన్ దాచెపల్లి రమేష్ కంప్యూటర్‌ను, శిగ ఉప్పలయ్య ఫ్యాన్లను, పిట్ట రాంరెడ్డి క్రీడా పరికరాలను, పిట్ట రవిందర్‌రెడ్డి పేద విద్యార్థి హిందూకు రూ. 2500ల ఆర్థిక సాయం అందజేశారు. కక్కిరేణి హైస్కూల్ పదో తరగతి టాపర్లకు మదూరి సోమేశ్వర్ రావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉపేందర్‌జీ, ఏపీపీసీ చైర్మన్ చిల్ల ప్రేమలతలు నగదు ప్రోత్సాహకాలను, మేడబోయిన కృష్ణ క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు.

వలిగొండ : మండలంలోని మొగిలిపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన జిల్లా రవాణా శాఖ అధికారి యాస సురేందర్ రెడ్డి, యాస నరేందర్ రెడ్డిలు శుక్రవారం వారి తల్లి ఊర్మిలమ్మ చేతుల మీదుగా బ్యాగులు, షూ, టై, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మూర్తి, ముద్దసాని లక్ష్మారెడ్డి, మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, మర్ల మల్లయ్య, రఘుపతి రెడ్డి, పాపయ్య, ముద్దసాని రాజశేఖర్ రెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

రామన్నపేట : మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కెనరా విద్యాజ్యోతి స్కీం స్కాలర్ షిప్‌లను శుక్రవారం రామన్నపేట బ్యాంకు మేనేజర్ రమావత్ లాలూనాయక్ అందజేశారు. ఉత్తటూరు పాఠశాలకు చెందిన మేడి అక్షిత, నీర్నెములకు చెందిన చిన్నపాక అన్షిత, పల్లివాడకు చెందిన కళ్లెం స్వప్నలకు రూ 3వేల చొప్పున, ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.దీక్షిత, ఎస్ ఇందు, రాధికలకు రూ. 5వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వీరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.శేఖర్, సుధారాణి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.రవి, బాలకిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు శుక్రవారం కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున బ్యాంకు ప్రతినిధి విజయరామ్ నగదు ప్రోత్సహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్. నర్సింహారావు, ఉపాధ్యాయులు అనిత, బ్రహ్మచారి, జానకి, రాములు, సోమిరెడ్డి, రేవతి, అంజయ్య, నీలబాయి, ఉపేందర్, రమాదేవి పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ సౌజన్యంతో బహుమతులను అందజేశారు .ధర్మరాజ్ సంస్థ సౌజన్యంతో పరీక్షా ప్యాడ్‌లు అందజేశారు. కార్యక్రమాల్లో హెచ్ఎం పుష్పలత, సీత భాస్కర్, ఉపాధ్యాయులు కళావతి, జ్యోతి, సంధ్య, శ్రీనివాసులు, సుధామణి, వలందాస్ ప్రవీణ్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

భువనగిరి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో , విద్యా సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి టౌన్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


ఆలేరు : జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య


ఆత్మకూరు(ఎం) : ఎంపీడీఓ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయంలో..


రామన్నపేటలో..


ఆలేరు: మున్సిపల్ కార్యాలయంలో..


సంస్థాన్ నారాయణపురం : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి


భువనగిరిటౌన్ : సీపీఐ జిల్లా కార్యాలయంలో..


గుండాల : తహసీల్దార్ కార్యాలయంలో..


బీబీనగర్: ఎంపీడీఓ కార్యాలయంలో..


మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


చౌటుప్పల్ : జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న జడ్జి మహతీవైష్ణవి


భూదాన్‌పోచంపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


వలిగొండ : తహసీల్దార్ కార్యాలయంలో..


భువనగిరి టౌన్ : సుందరయ్య భవనంలో..


తుర్కపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


మోత్కూరు జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే సామేల్


బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయంలో..


మోటకొండూర్ : జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు


భువనగిరి : బీజేపీ జిల్లా కార్యాలయంలో..


చౌటుప్పల్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి


రాజాపేట : పారుపల్లి ఉన్నత పాఠశాలలో..


అడ్డగూడూరు : ఎంపీడీఓ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


యాదగిరిగుట్ట : జెండావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఐలయ్య


భువనగిరి : బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో..



మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో..


భువనగిరి టౌన్ : కాంగ్రెస్ కార్యాలయంలో..


భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో..


ఆత్మకూరు(ఎం) : తహసీల్దార్ కార్యాలయంలో..


భువనగిరి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు 1989–90బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు శుక్రవారం రూ. 20వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో పోలోజు రాజుచారి, శ్రీని వాస్‌చారి, రవి, సాయిలు, సోమరాజు, రమేష్, నరేష్, భాస్కర్, విజయ్‌కుమార్, నర్సింహ, వెంకటేష్, దశరథ, సంతోష్, సత్యనారాయణ, శేఖర్‌రెడ్డి, లాయక్‌అలీ, శ్రీరాములు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

తుర్కపల్లి: మండలంలోని మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1978–79 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం మైక్ సెట్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, పురుషోత్తం, వీర, రామ్మోహన్, సత్తయ్య, మెరుగు సురేష్ పాల్గొన్నారు. వాసాలమర్రి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు 2013–14 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్టడీ చైర్స్ అందజేశారు.

ఆలేరు రజక సంఘం అధ్యక్షుడిగా నరేందర్



ఆలేరు : ఆలేరు పట్టణ రజక సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్డేమాన్ నరేందర్ , ప్రధాన కార్యదర్శిగా ఆలేటి అజయ్, ఉపాధ్యక్షులుగా తునికి గణేష్, ఆలేటి బాలమణి, కోశాధికారిగా ఆలేటి భాస్కర్, సహాయ కార్యదర్శులుగా నమిలే శ్రీను, ఆలేటి పాండు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సంఘం సభ్యుడు తునికి దశరథ, వడ్డేమాన్ బాలరాజు, గుమ్మడి ఆంజనేయులు, ఆలేటి మైసయ్య, ముదిగొండ శ్రీకాంత్, తునికి చంద్రశేఖర్, ఆలేటి అనిల్,గడసంతల భాస్కర్,ఆలేటి సంతోష్, లింగం, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

‘ధీ ఫైనల్ కాల్’ సినిమా దర్శకుడు మోత్కూరు వాసి


సినిమా చిత్రీకరణను ప్రారంభిస్తున్న దర్శకుడు ప్రణయ్‌రాజ్

మోత్కూరు : మోత్కూరుకు చెందిన వంగరి ప్రణయ్‌రాజ్ దర్శకత్వం వహిస్తున్న ‘ధీ ఫైనల్ కాల్’ సినిమా షూటింగ్ శుక్రవారం హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో ప్రారంభించారు. హీరో సుమన్, జబర్దస్త్ అప్పారావు, షేకింగ్ శేషులపై ముహూర్తం షాట్ చిత్రీకరించారు. ఈ సందర్భంగా దర్శకుడు ప్రణయ్‌రాజ్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందించబడుతున్న ఈ సినిమాలో ప్రముఖ నటులతో పాటు నూతన నటులు కూడా నటిస్తున్నారని తెలిపారు.

శ్రీకాంతాచారి జయంతి

మోత్కూరు : మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నాయకులు గనగాని నర్సింహ, నర్సయ్య, శ్రీనివాస్ యాదవ్, నిలిగొండ మత్స్యగిరి, కోక బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక భిక్షం, నాయకులు బయ్యని చంద్రశేఖర్, రఘువర్ధన్‌రావు, జహంగీర్, కోల మహేష్, పాల్గొన్నారు.

పాడిచేడులో..

మండలంలోని పాడిచేడు గ్రామంలో కాసోజు శ్రీకాంతాచారి జయంతిని నిర్వహించారు. శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ, రవీంద్రాచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు, కొప్పు వెంకన్న పాల్గొన్నారు.

అత్యాధునిక హంగులతో పాఠశాలలను నిర్మిస్తాం

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అత్యాధునిక హంగులతో నూతన పాఠశాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. క్లస్టర్ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆర్కిటెక్‌తో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో సమీక్షించారు. 5ఎకరాల విస్తీర్ణంలో పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ మార్కెట్ స్థలం, లక్కారంలోని 50సర్వే నంబర్‌లో స్థలం పరిశీలన చేయాలన్నారు. తంగడపల్లి గ్రామంలోని పాఠశాలను సైతం అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పబ్బు రాజుగౌడ్, సుర్వి నర్సింహ, మునగాల ప్రభాకర్‌రెడ్డి, ఎలువర్తి యాదగిరి,దోనూరు జైపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శివకుమార్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ. బాబాషరీఫ్, ఎండీ. హన్నుభాయ్, చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

పాఠశాలలు దేవాలయాలుగా కన్పించాలి

సంస్థాన్ నారాయణపురం: పాఠశాలలను చూస్తే దేవాలయాలుగా ఉండాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురంలోని ప్రభుత్వ జెడ్పీ బాలుర పాఠశాలను శుక్రవారం రాత్రి ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళీతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్‌నాయక్, ఉప్పల లింగస్వామి, నాగరాజు, మందుగుల బాలకృష్ణ, జక్కలి ఐలయ్యయాదవ్, చంద్రారెడ్డి ఉన్నారు.

ఎన్నికల సంఘంపై నిందలు వేయడం సిగ్గుచేటు

యాదగిరిగుట్ట: కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నిందలు వేయడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు మందోజు, నరేష్, భానుచందర్, సత్యనారాయణ, పలుగుల సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, బహుమతులు అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024–25 పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కస్తూరి శంభయ్య స్మారకార్థం దాతలు పార్వతమ్మ, రమణమ్మలు నగదు ప్రోత్సహకాలు అందజేశారు. విద్యార్థినికి మాంద్ర శివానికి రూ.10 వేలు, వేముల మధుప్రియకు రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య పాల్గొన్నారు. మోత్కూరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు యాదిరెడ్డి, వల్లభాయ్, వారాల యాదగిరి, అవిలుమల్లు ఉన్నారు. కొండగడప ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పల్లెర్ల వెంకన్న గుప్తా షూ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.వెంకటేశ్వర్లు, కమిటీ చైర్మన్ టి.మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు నేను సైతం టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగదు ప్రోత్సహకాలు అందజేశారు. కార్యక్రమంలో దాతలు పల్లెపాటి మాధవులు, గణేష్, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.


మోత్కూరు : విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

వలిగొండ : మండలంలోని గోకారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ సౌజన్యంతో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2024–25 పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆ గ్రామ మాజీ సర్పంచ్‌లు రమనగోని శంకర్, రమనగోని దీపికలు శుక్రవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పర్నె శివారెడ్డి పాఠశాలలోని విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి మాధవరెడ్డి, పర్నె అంజిరెడ్డి, బత్తిని దాసు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 2024–25లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, లక్ష్మీనారాయణ, ఐలయ్య, చందర్, నర్సింహా రావు, రాములు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024–25 పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు పీసరి ప్రశాంత్ రెడ్డి నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, భరత్, నాగయ్య, పాండు, బీరప్ప పాల్గొన్నారు. మండలంలోని అమ్మనబోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన సీహెచ్. సాయి ప్రసన్నకు, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణం రాజు, రిటైర్డ్ టీచర్ తిరుపతి రెడ్డిలు కలిసి రూ. 15116, నవ్యశ్రీ రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజా రాణి, భార్గవి, నవనీత, రాంచంద్రారెడి పాల్గొన్నారు.

గుండాల : మండలంలో 2024–25 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగులు నగదు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీరంగం నర్సయ్య, భిక్షమయ్య, మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పాల్గొన్నారు.